విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 26, జూన్ 2023

మైనర్ బాలికపై అత్యాచారం...విచారణ చేపట్టిన అధికారులు

– గురుకుల పాఠశాల ముందు విద్యార్థి సంఘాల ఆందోళన

విశాలాంధ్ర – ఉరవకొండ : ఉరవకొండ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఓ బాలికపై అదే పాఠశాలలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న రామాంజనేయులు అనే వ్యక్తి అత్యాచారం చేసినట్లు బాలిక బంధువులు ఉరవకొండ పోలీసులకు ఆదివారం రాత్రి ఫిర్యాదు చేశారు. పాఠశాల తెరిచిన కూడా అమ్మాయి వెళ్లకపోవడంతో కుటుంబ సభ్యులు మందలించారు. ఎందుకు పాఠశాలకు వెళ్లడం లేదు అని ప్రశ్నించగా బాలిక జరిగిన విషయం కుటుంబ సభ్యులకు చెప్పింది. దీంతో వారు పోలీసులను ఆశ్రయించారు. ఘటనపై సోమవారం గుంతకల్లు డిఎస్పి నరసింగప్ప, ఉరవకొండ సిఐ హరినాథ్, ఎస్సై వెంకటస్వామి గురుకుల పాఠశాల డిసిఓ మురళీకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు గురుకుల పాఠశాలకు వెళ్లి ప్రిన్సిపాల్ అక్కడ పని చేసే సిబ్బందిని సమగ్రంగా విచారించారు. గురుకుల పాఠశాలో పని చేసే మహిళ వాచ్‌మెన్ జ్యూస్‌లో మత్తు మందు కలిపి ఇచ్చేది అని బాలిక బంధువులు తెలిపారు. నిందితుడు రామాంజనేయులు కొన్ని నెలల క్రితం అనంతపురం రూరల్ పరిధిలోని కురుకుంట పాఠశాల బదిలీపై వెళ్లారు. అయితే ఈ ఘటనకు పాఠశాలలో పని చేసే

వాచ్‌మెన్‌తో పాటు మరో వ్యక్తి సహకరించినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. బాధిత కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు ఘటనకు పాల్పడిన వ్యక్తితో పాటు మరో ఇద్దరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలని ఎస్‌ఎఫ్‌ఐ, టిఎన్‌ఎస్‌ఎఫ్,ఎస్సీ ఎస్టీ జేఏసీ విద్యార్థి సంఘం తో పాటు కెవిపిఎస్ రాష్ట్ర దళిత సంఘాల నాయకులు ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల ముందు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి నిందితులను శిక్ష పడేలా చూస్తామని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సునీత తెలిపారు.

కులాయప్పకు తెలుగు వెలుగు జాతీయ పురస్కార అవార్డు

విశాలాంధ్ర – పుట్లూరు : తెలుగు వెలుగు సాహితి స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో గుంటూరులో నిర్వహించిన తెలుగు వెలుగు జాతీయ పురస్కారాల 2023 సం" అవార్డును కోదండ రామ చెక్కభజన సం ఘం వ్యవస్థాపకులు అమలదీన్నే కుల్లాయప్ప అందుకున్నారు. అమలదిన్నే కులాయప్ప మాట్లాడుతూ కోదండ రామ చెక్కభజన సంఘం ఏర్పాటు చేసుకొని ఎక్కడో పల్లెలలో మారుమూల గ్రామాలలో చెక్క భజనలు చేస్తున్న నన్ను గుర్తించి జాతీయ పురస్కారం ఎంపిక చేసినందుకు ఎంతో సంతోషంగా ఉందని, ఇంత మంది పెద్ద పెద్ద కళాకారుల నడుమున అవార్డు అంద ˇజేసినందుకు తెలుగు వెలుగు సాహితీ సేవా సంస్థ చైర్మన్ రాజ్

కుమార్, రాష్ట్ర అధ్యక్షులు గౌరీ శంకరాచార్యులు, మహేష్‌లకు ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా వివిధ కళా రంగాలు అంతరించి పోకుండా కలలను కళాకారులను ప్రోత్సహించాలన్నారు.

రోడ్డుకు మరమ్మతులు

విశాలాంధ్ర కథనానికి స్పందన

విశాలాంధ్ర – శింగనమల : ప్రమాదాలకు నిలయం మరవకొమ్మ రోడ్డు అనే శీర్షికను విశాలాంధ్ర ప్రచురించిన కథనానికి అధికారుల స్పందించి గుంతలు పడిన చోట మరమ్మతులు చేశారు. తాత్కాలికంగా ఉపశమనం అయినప్పటికీ తొలకరి వానల్లో నే మరవ పారేందుకు సిద్ధంగా ఉంది. తాత్కాలికంగా వేసిన ప్యాచ్‌లు వచ్చే వర్షాలకు మరవపారి ఊపులకే లేచిపోయే అవకాశం ఉందని, మరవలో బ్రిడ్జిని నిర్మించి శాశ్విత పరిష్కారానికి చొరవ చూపాలని, వర్షాకాలంలో మరవ ఉధృతంగా పారే అవకాశాలు ఉన్నాయని, ప్రజలకు రాకపోగాలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని, గత సంవత్సరం, ఆరు నెలలు ఉధృతంగా ప్రవహించి పాచి పట్టి అనేక మంది వాహన చోదకులు పాచిలో జారిపడి ఆసుపత్రుల పాలైన సందర్భాలు అనేకంగా ఉన్నాయని, ప్రజల రాకపోకలకు తీవ్ర అడ్డంకిగా మారిందని, అందువలన బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సొంత గ్రామాల్లోనే వ్యవసాయ కూలీలకు పనులు కల్పించాలి

విశాలాంధ్ర బ్యూరో–అనంతపురం : వ్యవసాయ కూలీలు వలసలు వెళ్లకుండా సొంత గ్రామాల్లోనే వారికి పనులు కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్‌లో ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రంగయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు పనులు లేక ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారని విచారం వ్యక్తంచేశారు. కూలీలు వలసలు వెళ్ళకుండా సొంత గ్రామాల్లోనే వారికి పని కల్పించే విధంగా ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో భూమి లేని దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల నిరుపేదలకు కోనేరు రంగారావు భూకమిటి సిఫార్సుల ద్వారా భూ పంపిణీ జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు సమాయత్తం కావాలన్నారు. వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా వంద రోజులు పూర్తి అయిన వ్యవసాయ కూలీలకు అదనంగా పని కల్పించాలన్నారు. ఆ క్రమంలోనే కరువు జిల్లాను దృష్టిలో ఉంచుకుని జాబ్ కార్డు లో పేర్లు ఉన్న ఒక్కరికి 200 రోజులు పని కల్పించాలన్నారు. కొలతలతో నిమిత్తం లేకుండా పని గంటలు కేటాయించి రోజు కూలి 6వందల రూపాయలు ఇవ్వాలని

ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో అమలవుతున్న మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో క్షేత్రస్థాయిలో అక్రమంగా మస్టర్ సృష్టించి బోగస్ బిల్లులు చేసుకుంటున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి అవినీతికి పాల్పడిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని లేనిపక్షంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లు లేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలాలు కేటాయించి పక్కా గృహాలు నిర్మించి ఇవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దయ్య, ఉపాధ్యక్షులు నాగరాజు, బండారు శివ,కార్యదర్శులు దేవేంద్ర, నారాయణస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు,ఎర్ర పోతన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పలకలు పంపిణీ

విశాలాంధ్ర – కూడేరు : మండల పరిధిలోని కొర్రకోడు ఎలిమెంటరీ పాఠశాలలో. ఆదివారం ఆ గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ దంపతులు పిల్లలకు తన సొంత ఖర్చులతో విద్యార్థులకు పలకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని సూచించారు.

నిందితున్ని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర–కూడేరు : అనంతపురం జిల్లా ఉరవకొండ గురుకుల పాఠశాలలో దళిత విద్యార్థినిపై అత్యాచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఎంతోమంది పేద విద్యార్థులు చదువుకునే విద్యాలయంలో ఇలాంటి సంఘటనలు జరగడం హేయమైన చర్య అని, అమ్మాయిపై అఘాయిత్యానికి పాల్పడ్డ వాడిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగ శిక్షించాలని, బాధ్యత లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలి, ఈ సంఘటనకు సహకరించిన కింద స్థాయి ఉద్యోగులను తక్షణమే సస్పెండ్ చేసి ఉద్యోగం నుంచి తొలగించి కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని వి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు పాల ఈశ్వరయ్య, ఉపాధ్యక్షులు ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కూడేరులో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అలా జరిగని పక్షంలో దళిత విద్యార్థిని కుటుంబ సభ్యులతో న్యాయం జరిగేంత వరకు గురుకుల పాఠశాల ముందే పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

నేరాలను అదుపు చేసేందుకే కార్డెన్ సర్చ్

విశాలాంధ్ర–రాప్తాడు : నేరాలను అదుపు చేసేందుకే కార్డెన్ సర్చ్ చేపట్టామని ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. ఆదివారం ప్రసన్నాయపల్లి గ్రామంలో తన సిబ్బందితో కలిసి నాకా బందీ నిర్వహించారు. రౌడీ షీటర్లు, అనుమానితుల ఇళ్లను తనిఖీ చేసి వారి కదలికలను విచారణ చేసి ఫ్యాక్షన్ గొడవలకు వెళ్ళరాదని హెచ్చరించారు. ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించిన తర్వాత గ్రామసభ నిర్వహించి మహిళలకు చైన్ స్నాచింగ్, సైబర్ క్రైమ్ గురించి, నేరాల అదుపులో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యత గురించి వివరిం చారు. ఏవైనా సమస్యలుంటే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

టీడీపీతోనే ఎంబీసీలకు గుర్తింపు

విశాలాంధ్ర – ఉరవకొండ : ఎంబీసీలు అన్ని రంగాలలో కూడా అభివృద్ధి చెందాలన్నా గుర్తింపు పొందాలన్నా తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని బుడబుక్కల ఎంబీసీ రాష్ట్ర సాధికారిక సభ్యులు బి. గోపాల్, జిల్లా అధ్యక్షులు నాయకల్ రాము అన్నారు. ఆదివారం ఉరవకొండలో ఎం బీసీ పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ఎంబీసీ కన్వీనర్ పెంద్ర రమేష్, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించా మన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగరాజు, పార్టీ ఉరవకొండ మండల కన్వీనర్ గోవిందు జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ 2014సంవత్సరంలో ఎంబీసీకి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణాలను కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. నాయకులు అంజి, హనుమంతు, ఎల్లారెడ్డి ఓబులరెడ్డి, కిట్టు, ఉలిగప్ప తదితరులు పాల్గొన్నారు.

లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర–యాడికి : మండలంలోని రాయలచెరువు గ్రామంలో ఉన్న లీలావతి వృద్ధాశ్రమంలో ఆదివారం అన్నదాన నిర్వ హించినట్లు ఆశ్రమ నిర్మాకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. భీమ లింగప్ప మనవ రాలు గుర్రమ్మదేవి పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులు లీలావతి వృద్ధాశ్ర మంలో అన్నదానం నిర్వహించారు. భీమ లింగప్ప మనవరాలు కుటుంబ సభ్యులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని వృద్ధులు దీవించారు.

ఆకతాయిల ఆగడాలను అరికట్టండి

విశాలాంధ్ర–తాడిపత్రి: పట్టణంలోని టౌన్ పోలీస్ స్టేషన్ రోడ్డు నాగుల కట్ట వద్ద నుండి స్టేట్ బ్యాంక్ బజార్ బ్రాంచ్ మీదుగా పెద్ద బజార్, గాంధీ కట్ట రోడ్ల పైన ఆటోలలో తిరుగుతూ మహిళల వైపు చూస్తూ డిజె సౌండ్‌తో ఆకతాయిల ఆగడాలు ఎక్కువయ్యాయని షాపులలో పని చేస్తున్న మహిళలు, షాప్ యజమానులు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉన్న స్టేట్ బ్యాంక్ బజార్ బ్యాంక్, పెద్ద బజార్ రోడ్లు పై ఆకతాయిలు ఆటో నడుపుతూ డిజె సౌండ్‌లతో షాపుల్లో పనిచేస్తున్న మహిళలను చూస్తూ కేరింతల వేస్తూ తిరుగుతూ ఉంటారు. దీంతో షాపుల్లో ఉన్న యజమానులు, షాపులలో పనిచేస్తున్న మహిళలు, షాపులకు వచ్చే కస్టమర్ మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారు. కావున పోలీస్ అధికారులు తగు చర్యలు తీసుకొని ఆకతాయిలపై చర్యలు తీసుకొని మహిళలకు రక్షణ కల్పించాలని పలువురు ప్రజలు కోరుకుంటున్నారు.

నీళ్ల సమస్యలపై సంయుక్తంగా పోరాడాలి

విశాలాంధ్ర – ఆత్మకూరు : ఆత్మకూరు మండలం ముట్టాల పంచాయితీ పాపం పల్లి గ్రామ సీపీఐ కాలనీలో శాఖ సమావేశం జరిగినది. ఈ శాఖ సమావేశానికి అధ్యక్షత శాఖ కార్యదర్శి గోవిందు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఐ ఆత్మకూరు మండల కార్యదర్శి సనప నీళ్లపాల రామకృష్ణ, మండలసహాయ కార్యదర్శి బండారి శివ మాట్లాడుతూ కాలనీలో ఏ సమస్యలు ఉన్న మనమందరం కలిసి పోరాడాల్సిన బాధ్యత మన అందరిదీ నీళ్ల సమస్యలు కానీ వీధిలైట్ల సమస్య కానీ ప్లాట్లు సమస్యలు కానీ మనందరం కలిసి పరిష్కరించుకుందాం. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాప్తాడు నియోజకవర్గం ఉప అధ్యక్షుడు బి, రామాంజనేయులు, మండలం నాయకురాలు మహిళా సమైక్య, నారాయణమ్మ, ప్రమీల, నల్లమ్మ, మండల నాయకులు నారాయణ, హనుమన్న, నల్లప్ప,లక్ష్మన్న,భాస్కర,శంకర,హరి,పోతలయ్య, కాలనీవాసులు వెంకటేశు, శీన నాగరాజు, భారీగా తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలపై గోడపత్రికలు విడుదల

విశాలాంధ్ర–కూడేరు : రైతు సమస్యలపై ఈనెల 30న విజయవాడలో జరుగు మహాధర్నా పోస్టర్లను కూడేరు లోని హార్టికల్చర్ ఆఫీస్ ముందు ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పంటలు నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని, సబ్సిడీతో ఎరువులు, విత్తనాలు, డ్రిప్పు పరికరాలు ఇవ్వాలని తదితర డిమాండ్లతో చేపట్టిన ఈ ధర్నాకు మండలం నుండి అధిక సంఖ్యలో రైతుల పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నారాయణరెడ్డి, కరీం, వెంకటేష్, వీరప్ప, అకులప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలు పోయే వరకు పట్టించుకోరా.?

– విద్యుత్ తీగలు మార్చాలంటూ కాలనీవాసులు

విశాలాంధ్ర–పుట్లూరు : పలుమార్లు విద్యుత్ తీగలు మార్చండి మహాప్రభో అని వేడుకున్న ప్రయోజనం శూన్యం ఇప్పటికే ఎన్నోసార్లు విద్యుత్ తీగలు తెగి తృటిలో ప్రమాదాలు తప్పినాయని, చేతులు ఎత్తితే చాలు విద్యుత్తు తీగలు తగులుతాయని, అవి కూడా ఎక్కడ చూసినా అతుకులతోనూ కొన్నిచోట్ల మరీ దారుణంగా స్టే కడ్డీ సపోర్టుతో నిలబడి ఉన్నాయని, ఎక్కడ ఎప్పుడు తెగిపోతుందో కూడా తెలియదని, ప్రాణాలు పోయే వరకు పట్టించుకోరా అని కాలనీవాసులు వాపోతున్నారు. మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న దళితవాడలో ఎప్పుడు చిన్న గాలి వర్షం వస్తే చాలు కాలనీ మొత్తం అందాకారంలోకి పోవాల్సిందే. ఆ కాలనీలోకి మండల కేంద్రంలోని విద్యుత్ సర్వీసు లైన్ ఉన్న వాటికి కనెక్షన్ ఇవ్వకుండా తోటలకు వెళ్లే విద్యుత్తు సర్వీస్ లైన్ కు కనెక్షన్ ఇచ్చారు. అందువలన చిన్నపాటి గాలి వర్షం పడిన చాలు కరెంటు లేక మబ్బులో

ఇబ్బందులు పడాల్సిందే. అది కూడా తోటల మధ్యలో నిత్యం విషపు పురుగులు తిరిగే ప్రదేశంలో ఈ విషయం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి 2019లో గెలుపొంది. పుట్లూరు మండలానికి మొట్టమొదటిసారి వచ్చినప్పుడే అర్జీ రూపంలో అందజేయడం జరిగింది. వాటితో పాటు నెల క్రితం గడప గడప కార్యక్రమంకు వచ్చినప్పుడు కూడా కాలీనీ వాసులు తెలియజేశారు. కావునా ఇప్పటికైనా ఉన్నదా అధికారులు చర్యలు తీసుకోవాలని తమ సమస్యను పరిష్కరించాలన్నారు.

సురక్ష'తో 11 రకాల ఉచిత సేవలు

విశాలాంధ్ర–ఉరవకొండ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సేవలను ప్రజలకు ఉచితంగా అందించడం జరుగుతుందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. ఆదివారం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మరోసారి ప్రజల్లోకి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసు కునేలా జగనన్న సురక్షకు శ్రీకారం చుట్టారన్నారు. 99శాతం సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించారని ఆ ఒక్క శాతం మందికి కూడా సంక్షేమ పథకాలు అందించాలన్నదే అయన ఉద్దేశ్యం అన్నారు. ఇప్పటికే ఉరవకొండ నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 85 శాతం పూర్తి చేశామనీ, గడప గడపలో వచ్చిన ప్రజల వినతులు, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు ఏ ఒక్కరూ దూరం కాకూడదనే ఉన్నత లక్ష్యంతో జగనన్న సురక్షను నిర్వహించేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారన్నారు. ప్రజలు అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగే పరిస్థితిని దూరం చేయటంతోపాటు, దళారీ వ్యవస్థకు ఈ కార్యక్రమం ద్వారా చెక్ పెట్టారని తెలిపారు. 100కోట్లరూపాయలు ఒక్క ఇన్సూరెన్స్ కే అందించా మని తెలిపారు. అత్యవసర పనుల కోసం మరో 14కోట్ల రూపాయలు ప్రభుత్వం నియోజకవ ర్గానికి విడుదల చేసిందన్నారు.నియోజకవర్గంలోని వివిధ మండలా లకు చెందిన ఎంపీలు, జడ్పిటిసి సభ్యులు, మండల కన్వీనర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డి.హీరేహాళ్ : మండల కేంద్రమైన హీరేహాళ్‌లో జగన న్న సురక్ష పేదవారికి రక్ష కార్యక్రమాన్ని జగనన్న సురక్ష పథకంలో భాగంగా రాయదుర్గం శాసనసభ్యులు కాపు రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం జడ్పిటిసి జిల్లా శిశు సంక్షేమ శాఖ అధ్యక్షులు హసీనా భాను ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు జగనన్న సురక్ష గురించి వివరించారు. ఇన్చార్జ్ ఎంపీడీవో బలరాం, సచివాలయ పోలీస్ శ్వేతా, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, వార్డ్ మెంబర్ శంకర్, సచివాలయం వాలంటీర్స్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ తాడిపత్రి జూనియర్ సివిల్ జడ్జ్ గారి కోర్టు
O.S NO, 340/2022
R. Indrasena Reddy
S/o R.Aswartha Reddy
D.No, 15/1100.R,F. Road
Tadipatri -515411
Anantapuram Dist..........Plaintiff
Vs
B.Ramgopal Reddy
S/o B.Aswartha Reddy
at D.No. 6-3-249/6 Alcazar Plaza,
Banjara Hills, Hyderabad
Now residing at
D.No, 1/650, Kadapa, Road
Tadipatri -515411
Anantapuram Dist...... Defendent
ప్రతి వాదికి సమన్లు
పై దావాలో వాది తన ప్రోనోటు బాకీ రాబట్టుకొను నిమిత్తము వాది నీ పైన దావా దాఖలు చేసి యున్నాడు. పై దావాలో నీ హాజరు నిమిత్తము 03.07.2023 వ తేదీన వాయిదా వేసి యున్నారు. పై తేదీన నీవు స్వయంగా కాని, వకీలుద్వారా కాని ఉదయం 10.30 గంటలకు పై కోర్టుఎదుట హాజరై అభ్యంతరములు తెలుపకొన వచ్చును.లేనియెడల నీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.
వాయిదా : 03.07.2023
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు...
శ్రీ.కె.ఆదిశేషా రెడ్డి
వాది తరఫున న్యాయవాది తాడిపత్రి

విద్యను వ్యాపారంగా మార్చేశారు

విశాలాంధ్ర – కణేకల్లు : విద్యను కార్పొరేట్ సంస్థలు వ్యాపారంగా మార్చేశా రని పిడిఎస్‌యూ రాయదుర్గం డివిజన్ కార్యదర్శి మల్లెల ప్రసాద్ పేర్కొ న్నారు. ఆదివారం కణేకల్ మండల కేంద్రంలో పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యా, సంవత్సరం ప్రారంభం కాకమునుపే 2023– 24కు సంబంధించి కార్పొరేట్ విద్యా, సంస్థ లు ముందస్తు అడ్మిషన్లు నిర్వహి ంచాయన్నారు. విద్యార్థుల తల్లి దండ్రుల నుంచి లక్షలాది రూపాయలను ఫీజుల రూపంలో వసూలు చేస్తున్నా రని, పుస్తకాలు, స్టేషనరీ, యూనిఫామ్ తదిర పేరుతో ఒక్కొక్క విద్యార్థి నుంచి రూ. 5,500నుంచిరూ. 18.500వరకు వసూలు చేస్తున్నార న్నారు. విద్యా,హక్కు చట్టం ప్రకారం పుస్తకాలు, పాఠశాలలో విక్రయి ంచరాదని ఉన్నప్పటికీ ఈ చట్టాన్ని బే ఖాతరు చేస్తూ విచ్చలవిడిగా వ్యాపారం చేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వ ఫీజులు నియంత్ర ˇణ చట్టం పేరుతో ప్రతి పాఠశాలలో నిర్దేశిత ఫీజులు నిర్ణయించినప్పటికీ ఆ నిబంధనలను తుంగలోకి తొక్కి విద్యా,వ్యాపారం చేస్తున్నారు. ఈ విషయా లన్నీ తెలిసిన విద్యాశాఖ అధికారులు ప్రేక్షక పాత్రకే పరిమిత మయ్యారు. జిల్లా విద్యాశాఖ అధికారి సాయిరాం, ఆర్ఐఓ. సురేష్ బాబులు ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల దోపిడిని అరికట్టే చర్యలను వెంటనే తీసుకోవాలి, కలెక్టర్ గౌతమి స్పందించి జిల్లా విద్యా, పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా, సంస్థల దోపిడిని నియంత్రించాలనీ ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘంగా ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.ని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. ఆదివారం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మరోసారి ప్రజల్లోకి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకునేలా జగనన్న సురక్షకు శ్రీకారం చుట్టారన్నారు. 99శాతం సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించారని ఆ ఒక్క శాతం మందికి కూడా సంక్షేమ పథకాలు అందించాలన్నదే అయన ఉద్దేశ్యం అన్నారు.ఇప్పటికే ఉరవకొండ నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 85 శాతం పూర్తి చేశామనీ, గడప గడపలో వచ్చిన ప్రజల వినతులు, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు ఏ ఒక్కరూ దూరం కాకూడదనే ఉన్నత లక్ష్యంతో జగనన్న సురక్షను నిర్వహించేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారన్నారు. ప్రజలు అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగే పరిస్థితిని దూరం చేయటంతోపాటు, దళారీ వ్యవస్థకు ఈ కార్యక్రమం ద్వారా చెక్ పెట్టారని తెలిపారు. ఉరవకొండ నియోజకవర్గంలో గడిచిన నాలుగేళ్ళ తమ ప్రభుత్వం లో వివిధ సంక్షేమ పథకాలకు, అదే విదంగా అభివృద్ధి కార్యక్రమాలకు దాదాపు 3 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లుగా ఆయన చెప్పారు.ఇందులో 100 కోట్ల రూపాయలు ఒక్క ఇన్సూరెన్స్ కే అందించామని తెలిపారు. వీటితో పాటు గడప గడప కు కార్యక్రమంలో భాగంగా అత్యవసర పనుల కోసం మరో 14కోట్ల రూపాయలు ప్రభుత్వం నియోజకవర్గానికి విడుదల చేసిందన్నారు. ఉరవకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్ళాడమే తమ లక్ష్యం అన్నారు. ప్రతిపక్షాలు కుట్రలు, కుతంత్రాలు ఎన్ని చేసిన రాష్ట్ర ప్రజలు మాత్రం జగన్ వైపు ఉన్నారన్నారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన ఎంపీలు, జడ్పిటిసి సభ్యులు, మండల కన్వీనర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు సేవ చేయుటలో ఎంతో సంతృప్తి ఉంది

విశాలాంధ్ర - ధర్మవరం : పేదలకు సేవ చేయుటలోనే ఎంతో సంతృప్తి ఉందని హెల్త్ క్యాంప్ చైర్మన్, ఆలయ సంఘం కోశాధికారి - దాసరి వెంకటేశులు (చిట్టి), శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధి సంఘం అధ్యక్షులు బంధ నాదం రమణ, కార్యదర్శి సిరివెళ్ల రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణంలోని తొగట వీధిలో గల శ్రీ చౌడేశ్వరి దేవాలయ ఆవరణంలో ఆలయ అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో 88వ ఉచిత వైద్య చికిత్స శిబిరమును నిర్వహించారు. ఈ శిబిరానికి దాతగా కీర్తిశేషులు వేల్పుల వెంకటమ్మ ,కీర్తిశేషులు వేల్పుల బూసప్ప జ్ఞాపకార్థం, వీరి కుమారులు వేల్పుల వెంకటేశులు అండ్ సన్స్ వ్యవహరి ంచడం జరిగింది. రోగులకు వైద్యులైన వివేక్ కులాయప్ప, వెంకటేశ్వర్లు, డాక్టర్ పావనీ, ఫిజియోథెరపీ డాక్టర్ విజయ్,ఉచిత వైద్య చికిత్స తో పాటు ఆరోగ్య విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా హెల్త్ క్యాంప్ చైర్మన్, అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ పేద ప్రజల యొక్క ఆరోగ్యం పదిలంగా ఉండాలన్న ఉద్దేశంతోనే ప్రతినెల చివరి ఆదివారమును ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, నెలకు సరిపడు మందులను కూడా వారికి అందజేయడం జరుగుతుందన్నారు. నేటి సమాజంలో పేద ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతోనే, ఆలయ అభివృద్ధి సంఘం పనిచేస్తుందని తెలిపారు. ఈ శిబిరంలో 210 మందికి ఉచిత వైద్యము తో పాటు నెలకు సరిపడా మందులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి శిబిరంలో కూడా దాతలు యొక్క సహాయ సహకారం తో ఈ శిబిరాన్ని నిర్వహించడం మాకెంతో గర్వంగా ఉందని, మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలను కూడా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి నాగరాజు, బండి ఆంజనేయులు, చందా జయచంద్ర, మామిళ్ల అశ్వత్థ నారాయణ, పెద్దకోట్ల విజయ్, పెద్ద కోట్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల నుండి తీసుకున్న భూములను తిరిగి ఇవ్వాలి

విశాలాంధ్రబ్యూరో - శ్రీ సత్యసాయి : లేపాక్షి హబ్బు భూములను రైతుల నుండి స్వాధీనం చేసుకున్న భూములను తిరిగి రైతులకే ఇవ్వాలని శ్రీ సత్యసాయి జిల్లా సీపీఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం శ్రీ సత్య సాయి జిల్లా సీపీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో లేపాక్షి నాలెడ్జ్ అబ్బ భూముల పేరట సైన్సు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంస్థలు ఏర్పాటు చేస్తామని, వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఉపాధి కల్పిస్తామని, సాగు భూములతో పాటు ప్రభుత్వ భూములను సైతం హిందూ సంస్థకు ఇవ్వాలని ఆదేశించారు. రైతుల నుండి 8849 ఎకరాల భూములను అతి తక్కువ ధరలకు కారు చౌకగా కొనుగోలు చేసి ఈ భూములు కోల్పోయిన రైతులకు ఉద్యోగాలు కల్పిస్తామని అని చెప్పి రైతులను ప్రభుత్వము మోసం చేసిందన్నారు. ఈ భూములను బ్యాంకుల్లో తాకట్టు పెట్టి 500 కోట్లను అప్పట్లోనే అప్పు తీసుకున్నారు అన్నారు. ఇప్పుడు ఈ భూముల విలువ ఒక ఎకరం రెండు కోట్ల వరకు ధర ఉన్నదని, మొత్తం భూముల విలువ 18వేల కోట్ల రూపాయలు చేస్తుందన్నారు. ఇప్పటికీ ఎలాంటి పరిశ్రమలు గాని ఏర్పాటు చేయక పోవడంతో ఆ భూములు నిరుపయోగంగా ఉండిపోయాయన్నారు. లేపాక్షి నాలెడ్జ్ హబ్బు భూములలో హిందూ సంస్థ ప్రభుత్వ ఒప్పందం ప్రకారము అభివృద్ధి అక్కడ చేపట్టకుండా నిబంధనలను ఉల్లంఘించిందని, అలాంటప్పుడు రైతుల యొక్క భూము లను తిరిగి వారికే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. హిందూజం కంపెనీ నుండి ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే హక్కులు ఉన్న నేటికీ వాటిని తీసుకోవ డంలో జాప్యం చేస్తున్నారన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ భూములపై స్పందిం చాలని, లేనిపక్షంలో సీపీఐ రైతు సంఘాలు ఇతర రాజకీయ పార్టీ ప్రజా సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలను చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. పేదల ఇంటి స్థలాల కోసం వారి నుండి డబ్బులు వసూలు చేశారని, కొన్ని దినపత్రిక ల్లో అసత్య ఆరోపణలు వచ్చాయని, సీపీఐలో అలా డబ్బులు వసూలు చేసేవారు ఎవరూ లేరని,అందరూ పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలు ఉన్నారని ఆయన అన్నారు. కొన్ని వార్తాపత్రికలకు దమ్ము ధైర్యం ఉంటే లేపాక్షి హబ్బు భూముల 20,000 కోట్ల కుంభకోణం జరిగిందని, వాటిపైన దమ్ముంటే మీ పేపర్లో రాయాలని ఆయన సవాల్ విసిరారు. గతంలో తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఇప్పుడు తన అధికారాన్ని పెట్టుకొని వేళ్లకోట్లు ప్రభుత్వ ఆస్తులను కూడా పెట్టు కున్నా రన్నారు. జగన్ భూ భాగవతానికి వ్యతిరేకంగా భారత్ కమ్యూనిస్టు పార్టీ పోరాడు తుందన్నారు. తిరిగి రైతు లు భూములు వారికి ఇవ్వాలని, లేనిపక్షంలో దసలే వారీగా ఉద్యమం చేసి రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు. పేద ప్రజలకు నివాస స్థలాలు అందని వారిని జులై మూడవ తేదీ కలెక్టరేట్ వద్ద 5000మందితో ధర్నా నిర్వహిస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి ఆంజనేయులు, కౌవులు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, కాటుమయ్య, ధర్మవరం సీపీఐ నియోజకవర్గ కార్య దర్శి మధు,రైతు సంఘం జిల్లా కార్యదర్శి జె.వి రమణ, వ్యవసాయక కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గంగాధర్, పెనుగొండ నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి శ్రీరాములు, యువజన సం ఘం జిల్లా కార్యదర్శి కుల్లాయప్ప, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వినోద్ మహదేవప్ప, మహిళా సమైక్య జిల్లా నాయకురాలు జయలక్ష్మి తదితర సీపీఐ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, పాల్గొన్నారు.

క్లబ్ సేవలను మరింత విస్తృతం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం : లయన్స్ క్లబ్ సేవలను పట్టణ గ్రామీణ ప్రాంతాలలో మరింత విస్తృతం చేసి మంచి గుర్తింపు పొందాలని మాజీ లయన్ క్లబ్ గవర్నర్ రమేష్ నాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎర్రగుంటలో గల లయన్స్ క్లబ్ కార్యా లయంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. సభ నిర్వహణ గా క్లబ్బు వ్యవస్థా పకులు, బి. వెంకటస్వామి, సభాధ్యక్షులుగా చందా నాగరాజు ఆధ్వ ర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. నూతన కమిటీలో అధ్యక్షులుగా గూడూరు మోహన్‌దాస్, కార్యదర్శిగా గూడూరు రాజగోపాల్, కోశాధికారిగా ఎం. వేణుగోపాల్ తో పాటు మిగిలిన సభ్యుల చేత మాజీ గవర్నర్ రమేష్ నాథ్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. తదుపరి రమేష్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ యొక్క సేవలు నేడు రాష్ట్ర, దేశ, ప్రపంచ స్థాయిలో ఎంతో గుర్తింపు పొందిందని, ఆ గుర్తింపును ధర్మవరంలో మరింతగా సేవలు చేసి పొందాలని తెలిపారు. ఇప్పటికే ధర్మవరం లైన్స్ క్లబ్ వివిధ సేవా కార్యక్రమాలతో పాటు కంటి వైద్య శిబిరాలలో వేలాది మందికి కంటి ఆపరేషన్లు చేయించి ఉచితంగా అద్దాలను ఇవ్వడం సంతోషించదగ్గ విషయమని వారు తెలిపారు. అనంతరం గవర్నర్ ను క్లబ్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో, అజయ్ కుమార్, వెంకటేష్ కుమార్, కొత్త శ్రీరాములు, పళ్లెం వేణుగోపాల్, మెటికల కుళ్లాయప్ప, పుట్లూరు నరసింహులు, గోసే రాధాకృష్ణ, సాగా సురేష్, ఉట్టి శివప్రసాద్, చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, రమేష్ బాబు, నాగేంద్ర, సూర్య నాగరాజు, ముక్తాపురం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన మధుమతి రెడ్డి

విశాలాంధ్ర-హిందూపురం : హిందూపురం నియోజకవర్గంలోని పలు సమస్యల గురించి పుంగనూరులో ఆదివారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా వైస్సార్సీపీ నాయకురాలు చౌళూరు మధుమతి రెడ్డి కలిశారు. హిందూపురం నియోజకవర్గ ంలోని పలు సమస్యల గురించి మంత్రితో మధుమతి రెడ్డి చర్చిం చారు. వీరి వెంట ఎంపీపీ రత్నమ్మ, వైస్ఎంపీపీ రామాంజి, ఎంపీటీసీ కృష్ణవేణినాగరాజు, సింగల్ విండో రంగనాథ్, గోపాలపురం సర్పంచ్ దేవరాజు, సుధాకర్ రెడ్డి, నారాయణ రెడ్డి, ఓబుల్ రెడ్డి, అనిల్, తిమ్మారెడ్డి,రాజు,చంద్ర,మజీద్ తదితరులున్నారు.

అరుణాచల, శివ దర్శనం కు ప్రత్యేక బస్సులు

విశాలాంధ్ర-ధర్మవరం : తమిళనాడులోని అరుణాచలం గిరి ప్రదర్శన శివ దర్శనం కొరకు గురు పౌర్ణమి పురస్కరించుకొని ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని ధర్మవరం ఆర్టీసీ డిపో మేనేజర్ మోతిలాల్ నాయక్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్. వెంకటేశులు తెలి పారు. మాట్లాడుతూ జూలై రెండవ తేదీ ఉదయం 6గంటలకు ధర్మారం నుండి బయలుదేరి, కాణిపాకం మీదుగావేలూరు గోల్డెన్ టెంపుల్ దర్శించుకుని, రాత్రికి అరుణాచలం చేరుకోవడం జరుగు తుందన్నారు. తిరిగి మధ్యాహ్నం 12 గంటలకు బయలుదేరి ధర్మ వరంకు చేరుకోవడం జరుగుతుంద న్నారు. రాను పోను చార్జీలకు సూపర్ లగ్జరీ బస్సు కు రు.1400, అలాగే ఎక్స్ప్రెస్ బస్సు సౌకర్యం కూడా కలదని తెలిపారు. ఈ బస్సుకు రాను పోను చార్జీలు రూ.11 60లు ఉంటుందన్నారు. అంతేకాకుండా అరుణా చలం బస్సులకు ఆన్లైన్ రిజర్వేషన్ టికెట్లు కూడా సదుపాయం ఉందని, టికెట్లను ప్రయాణికులు రిజర్వేషన్ చేయించుకోవలసినదిగా వారు తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తాదులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

రెడ్ క్రాస్ సేవలపై ప్రజలకు అవగాహన కల్పిస్తాం

విశాలాంధ్ర-ధర్మవరం: రెడ్ క్రాస్ సేవలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, రెడ్ క్రాస్ ప్రాధాన్యతను పెంపొందిస్తామని, శ్రీ సత్య సాయి జిల్లా వైస్ చైర్మన్ పోలా ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎన్జీవో హోంలో రెడ్ క్రాస్ సభ్యులకు సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం పోలా ప్రభాకర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సంస్థ యొక్క ఉప శాఖల అభివృద్ధికి చేయవలసిన కార్యక్రమాలు గూర్చి వారు సమీక్ష నిర్వహించారు. రక్తదానంతో పాటు నేత్రదాన ఉద్యమమును కూడా ఉధృతం చేయాలని తెలిపారు. తదుపరి నరేంద్ర రెడ్డి, కొండ య్య, లాయర్ అతావుల్లా, డాక్టర్ సత్య నిర్ధారన్ మాట్లాడుతూ నూతన సభ్యులను చేర్పించే శాఖను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. కళాశాల విద్యార్థులకు ప్రథమ చికిత్స గుండెపోటుకు గురైనప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు అన్న అంశాలపై అవగాహన కార్యక్రమా లను చేపడతామని తెలిపారు. రెడ్ క్రాస్ సంస్థలో వీలైనంతవరకు మహిళలను కూడా సభ్యులుగా చేర్పించడం జరుగుతుందని వారు తెలిపారు. ఇప్పటికే రెడ్ క్రాస్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా ఎంతో గుర్తింపుతో పాటు కీలక పాత్ర వహిస్తుందని తెలిపారు. తదుపరి రమేష్ వందన సమర్పణతో ఈ సమావేశాన్ని వారు ముగించారు. మున్ముందు నూతన కమిటీ ఏర్పాట్లు కూడా వేగవంతంగా చేస్తూ ప్రణాళికలను తయారు చేస్తామని తెలిపారు.

ప్రజా సేవలో రోటరీ క్లబ్ ముందు ఉండి, గుర్తింపు వచ్చేలా కృషి చేయాలి

విశాలాంధ్ర - ధర్మవరం : ప్రజాసేవలో రోటరీ క్లబ్ ఎల్లప్పుడూ ముందు ఉండాలని, తద్వారా క్లబ్బుకు మంచి గుర్తింపు తెచ్చేలా అందరూ కృషి చేయా లని ముఖ్య అతిథులు, అసిస్టెంట్ రీజనల్ కోఆర్డినేటర్ కె. శ్రీరామమూర్తి, అసిస్టెంట్ గవర్నర్ తిమ్మారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం రాత్రి నూతన రోటరీ క్లబ్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఇప్పటికే దేశ స్థాయిలో రోటరీ క్లబ్ కు ఒక ప్రత్యేకమైన స్థానం ఉందని, అందులో ధర్మవరం రోటరీ క్లబ్ మరింత గుర్తింపు తెచ్చుకోవడం, మాకెంతో సంతోషంగా, గర్వంగా ఉందని తెలి పారు. ప్రజలకు అవసరమయ్యే కార్యక్రమాలను సేవాభావంతో చేసినప్పుడే నిజమైన సంతృప్తి ఉంటుందని తెలిపారు.ముఖ్య అతిథులు నూతన కమిటీగా ఎంపికైన అధ్యక్షులు డి. జయసింహ, కార్యదర్శిగా డి. నాగభూషణ, కోశాధి కారిగా వై. సుదర్శన గుప్తాల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఇందులో భాగంగానే రోటరీ క్లబ్బుకు అనుబంధ సంస్థలైన ఇన్నర్ వీర్ క్లబ్లో కూడా నూతన కమిటీగా అధ్యక్షులుగా గట్టు నాగరత్న, కార్యదర్శిగా కె.ఆదిలక్ష్మి, కోశాధికారిగా బి. భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాస్ట్ జిల్లా చైర్మన్ వనజ మోహన్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. రోటరీ క్లబ్ టీంమెంబర్గా సత్రశాల ప్రసన్నకుమార్, వెంకటేశులు, సహకార దర్శి- గట్టు హరి సర్జంట్ అట్ ఆర్మ్స్- పెద్దారెడ్డి, అడ్వైజరీ కమిటీగా 6మంది తమ సహాయ సహకారాలను అందించినప్పుడే, రోటరీ క్లబ్ యొక్క కార్యక్రమాలు విజయవంతం అవుతాయని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులను రోటరీ క్లబ్ కమిటీ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్రశాల ప్రసన్నకుమార్, కె. శ్రీనివాసులు రెడ్డి, బండారు చలం, టి. రత్నశేఖర్ రెడ్డి, జి. కొండయ్య, పి. కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను పరిశీలించిన కేంద్ర బృందం

విశాలాంధ్ర-కొత్తచెరువు : కొత్తచెరువు మండలంలో జాతీయ ఉపాధి పథకం కింద చేపట్టిన పలు అభివృద్ధి పనులను జల శక్తి అభియాన్ కేంద్ర బృందం సభ్యులు రాజేంద్ర కుమార్ నేగి శాస్త్రవేత్త రాఖీ ఉపాధి హామీ జాయింట్ కమిషనర్ శివప్రసాద్ వీరు పరిశీలించారు. పుట్టపర్తి రోడ్డుని రైల్వే స్టేషన్ సమీపంలో పాపన్న కుంటలో అమృతం సర్ పనులను నిర్వహించారు. ఈ పనులను వారు పరిశీలించారు. వర్షం వచ్చినప్పుడు ఆ నీరు గుంతలలేకి చేరడం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని సూచించారు. ఫారం పండ్లు రైతులు ఉపాధి హామీ కింద తమ పొలాల్లో సాగు చేసుకున్న మామిడి తోటలను పరిశీలించారు. అలాగే కొత్తచెరువులో ధర్మవరం రోడ్లో మొక్కజొన్న పంటను వారు పరిశీలించారు. మాట్లాడుతూ ఉపాధి హామీ నిధులను దుర్వి నియోగం చేయకుండా రైతులకు ఉపయోగపడే విధంగా పనులు చేయాలని సూచించారు. ఫారం పండ్ల ట్రెంచుల తవ్వకాలు చేపట్టడం ద్వారా వర్షపు నీరు నిలువ ఉండి బోర్లలో నీటి శాతం పెరుగుతుందన్నారు. జె డి ఏ సుబ్బా రెడ్డి, ఏపీ ఎమ్ఐపి పిడి సుదర్శన్, ఉపాధి హామీ పీడీ రామాంజనేయులు, హార్టికల్చర్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, ఏపీడి రఘునాథరెడ్డి, ఎంపీడీవో సిద్ధారెడ్డి,ఏపీవో నాగిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

క్రీడలతోనే యువతకు మానసిక ఉల్లాసం

విశాలాంధ్ర-లేపాక్షి : యువత భవిష్యత్తులో దృఢత్వం మానసిక ఉల్లాసం విద్యారంగంలో అభివృద్ధి చెందాలంటే క్రీడలతోనే సాధ్యమని టిడిపి నాయకులు శ్రీనివాసరావు, నాగరాజు, కన్వీనర్ జయప్ప పేర్కొన్నారు. గత 10 రోజులుగా నందమూరి యువగళం క్రికెట్ టోర్నమెంట్ కొండూరు యువత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో కొండూరు జట్టు పై ఓబులాపురం జట్టు విజయం సాధించగా విజేత ఓబులాపురం జట్టుకు ట్రోఫీతో పాటు 20,000 రూపాయలు నగదును రన్నర్ కొండూరు జట్టుకు ట్రోఫీతో పాటు 10,000 వేలు నగదు బహుమతిని టిడిపి నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిద్ధార్థ, మంగేష్, ఈడిగ రమేష్, శ్రీరాములు,అశ్వర్థప్ప నాగన్న, ఈశ్వర్ ,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు అభి క్రీడాకారులు అదేవిధంగా టోర్నమెంట్ నిర్వాహకులు ధనుంజయ జయరాం సీనప్ప వెంకటేష్ తిరుమలేష్ కొండూరు యువత క్రీడాభిమానులు పాల్గొన్నారు.

ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టాలి

విశాలాంధ్ర - పుట్టపర్తి : ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టాలని జల్ శక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ ఆఫీసర్ రాజేంద్ర కుమార్ నేగి పేర్కొన్నారు. పుట్టపర్తి కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జల్ శక్తి అభియాన్ పై నిర్వహించిన సమావేశంలో శ్రీ సత్యసాయి జిల్లా జల్ శక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ ఆఫీసర్ రాజేంద్రకుమార్ నేగి, శాస్త్రవేత్త రాఖీ, జాతీయ ఉపాధి హామీ పథకం జాయింట్ కమిష నర్ శివప్రసాద్, జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జల్ శక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ ఆఫీసర్ రాజేంద్ర కుమార్ నేగి మాట్లాడుతూ జిల్లాలో జల్ శక్తి అభియాన్ కింద చేపట్టిన పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో జల్ శక్తి అభియాన్ కింద చేపట్టిన పనులను పూర్తి చేయడ ంపై దృష్టి పెట్టాలన్నారు. నీటి సంరక్షణ పనులు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ కింద ఉద్యాన శాఖ పరిధిలో వివిధ రకాల పండ్ల తోటల సాగును పెంచేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా జాతీయ ఉపాధి హామీ పథకం జాయింట్ కమిషనర్ శివప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో జల్ శక్తి అభియాన్ కింద అమలు చేస్తున్న పనులు, ప్రగతి తీరును వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు మాట్లాడుతూ జిల్లాలో జల్ శక్తి అభియాన్ కింద నీటి సంరక్షణ కోసం వివిధ రకాల పనులను చేపడుతున్నామన్నారు. అందులో నీటి సంరక్షణ మరియు వర్షపు నీటి నిల్వ, సాంప్రదాయ నీటి వనరులు/ట్యాంకుల పునరుద్ధరణ, రీ-యూజ్ మరియు రీఛార్జ్ స్ట్రక్చర్స్, వాటర్‌షెడ్ అభివృద్ధి, ఇంటెన్సివ్ అఫారెస్టేషన్ పనులను చేపడుతున్నామని తెలిపారు. జల్ శక్తి అభియాన్ కింద మార్చి 29, 2022 నుంచి ఇప్పటివరకు 6,138 పనులను చేపట్టగా, అందులో 3,295 పనుల ను పూర్తి చేయడం జరిగిందని, మరో 2,843 పనులు జరుగుతున్నాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు. జిల్లా ప్రొఫైల్, వర్షపాతం వివరాలు, జల్ శక్తి అభియాన్ అమలు తీరు, ఉపాధి హామీ కింద చేపట్టిన హార్టికల్చర్ ప్లాంటేషన్, మైక్రో ఇరిగేషన్, తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ పూర్తిస్థాయిలో వివరించారు. అనంతరం డ్వామా, వ్యవసాయ, ఉద్యాన, అటవీ, ఆర్డబ్ల్యూ ఎస్, తదితర శాఖల అధికారులు వారి శాఖల పరిధిలో జల్ శక్తి అభియాన్ కింద చేపట్టిన పనులు గురించి, పురోగతి గురించి తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా జల్ శక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ ఆఫీసర్ రాజేంద్ర కుమార్ నేగి, శాస్త్రవేత్త రాఖీలను శాలువా కప్పి, సత్యసాయి బాబా ప్రతిమ ను అందించి జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు సత్కరించారు.ఈ సమావేశంలో డ్వామా పిడి రామాంజ నేయులు, జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు, జిల్లా గ్రౌండ్ వాటర్ అధికారి రాజశేఖర్ రెడ్డి, పట్టు పరిశ్రమ శాఖ జేడి పద్మమ్మ, ఏపీఎంఐపి పిడి సుదర్శన్, జిల్లా హార్టికల్చర్ అధికారి చంద్రశేఖర్, వాట్ రిసోర్స్ శాఖ డిఈఈ గంగాద్రి, ఆర్డబ్ల్యూఎస్ ఆర్ఈవో రషీద్ ఖాన్, డీఎఫ్ఓ రవీంద్రనాథ్ రెడ్డి, డిఎల్పిఓ శివకుమారి, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలలో అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర - లేపాక్షి : లేపాక్షి దుర్గ వీరభద్రేశ్వర స్వామి ఆలయ ఆవరణంలో నూతనంగా నిర్మించిన అన్నదాన సత్రంలో వైస్ ఎంపీపీ అంజన్ రెడ్డి, పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం కావడంతో దేవాలయానికి యాత్రికులు పర్యాటకులు భక్తు లు పెద్ద ఎత్తున హాజరై విశేష పూజలు నిర్వహించారు. దుర్గా వీర భద్రేశ్వర స్వామిని దర్శించుకుని శిల్పకలను చూసి ఆనందం వ్యక్తం చేశారు. అంజన్ రెడ్డి పుట్టినరోజు కావడంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారని. అన్నదాన కమిటీ సభ్యులు తెలిపారు. సత్రంలో కేక్ ను కట్ చేసి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు జరిపారు.

పెనుకొండ : అయ్యప్ప స్వామి గుడి వద్ద ఆదివారం నారాయణ సేవలో భాగంగా సుమారు 200మందికి అన్నం సాంబార్, పెరుగన్నం, వాటర్ పాకెట్లను అయ్యప్ప స్వామి గుడి వద్ద, ప్రభుత్వ హాస్పిటల్‌లో అందజేసినామనీ, ఈ కార్యక్రమానికి విజయ మల్లేశ్వరి దేవి తమ భర్త కీర్తిశేషులు డాక్టర్ ప్రసాద్ పేరున సహకరించి, వారి కుటుంబ సభ్యులతో సేవలో పాల్గొని సేవలు అందించారు. కీర్తిశేషులు డాక్టర్ ప్రసాద్ ఆత్మశాంతి కలగాలని కోరుకుం టూ, సేవలో పాల్గొన్న వారందరికీ భగవాన్ బాబా వారి అనుగ్రహ ఆశీస్సులు ఉండాలని సత్యసాయి తాలూకా సేవా సమితి అధ్యక్షులు శంకర్ తెలిపారు.

విద్యుత్ ఘాతానికి వ్యక్తి మృతి

విశాలాంధ్ర - ఓబులదేవర చెరువు : మండల పరిధిలోని నల్లగుంట్ల పల్లి గ్రామానికి చెందిన దేరంగుల శ్రీనివాసులు (40) అను వ్యక్తి ఆదివారం ఉదయం 11గంటలకు సమయంలో తన పొలంలో మోటారుకు స్విచ్ ఆన్ చేసే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై చనిపోయాడు. ఇతనికి కుమారుడు, ఒక కూతురు ఉన్నది. ఇతని భార్య ఫిర్యాదు మేరకు ఓడి చెరువు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోపి తెలిపారు.

నూతన కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర - ముదిగుబ్బ : ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయల సంఘం ఆధ్వర్యంలో ముదిగుబ్బ నూతన వాల్మీకి కమిటీ ఏర్పాటు, మండల అధ్యక్షునిగా ఎం ప్రసాద్ ఎంపిక కార్యదర్శిగా ఎం. నరేంద్ర, కార్యవర్గ సభ్యుడిగా శంకరయ్య, ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ ల సంఘం ముక్తకంఠంతో తన ఉద్దేశాన్ని ఈ సంఘం సభ్యులకు మరియు వాల్మీకి సోదరు లకు వివరించే ప్రయత్నం చేసింది.పాల్గొనేందుకు ముదిగుబ్బ మండల నలుమూల నుండి వచ్చిన వందలాదిమంది వాల్మీకి సోదరులకు ఎస్టి పునరు ద్ధరణ గురించి దాని ప్రాముఖ్యత గురించి జాతి పెద్దలు వివరించారు. తరతరాలుగా మేము చదువులకు ఉద్యోగాలకు రాజకీయా లకు దూరమవ్వటానికి ముఖ్య కారణం మా జాతిని ఎస్టీల నుంచి బీసీలుగా మమ్ములను మార్చడమే అని పేర్కొంది. మేము ఎన్ని తరాలు అగ్రవర్ణాల పల్లకి లు మోసిన తమ గోడును పట్టించుకున్న నాథుడే లేడన్నారు. ఎన్నో తరాలుగా కొండ గుట్ట ప్రాంతాల్లో అనాగరికులుగా జీవిస్తున్నామని, మమ్ములను ఎస్టీలుగా పరిగ ణించ మని, ప్రభుత్వాలను వేడుకున్న ఫలితం లేదన్నారు. మా జాతి ఓట్లతో గద్దెనెక్కి మమ్ములను మోసం చేస్తున్నారని అభిప్రా యపడ్డారు. ముఖ్య అతిథులు గా వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు కృష్ణమూర్తి, రాష్ట్ర సలహాదారులు ఈశ్వర్, మొహరి, జిల్లా అధ్యక్షులు బోయ సాంబశివ పాల్గొన్నారు.

వంక మద్ది రోడ్డును మరమ్మతు చేయండి

విశాలాంధ్ర-ఎన్ పీ కుంట : వంకమద్ది రోడ్డు మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేసి అభివృద్ధి చేయాలని మండల సీపీఐ కార్యదర్శి వంకమద్ది జి. రమణ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రెండు సంవత్సరాల క్రితం ఉన్న రోడ్డును తొలగించి క్రొత్త రోడ్డు వేసా మంటూ పనులు ప్రారంభించి సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు పనులు పూర్తి చేయకపోవడంతో పలువురు ప్రమాదాలు సైతం చోటు చేసుకుని గాయాల బారిన పడి ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతున్న ఘటనలు సైతం మరిచిపోని సంఘటనలు చోటు చేసుకున్నాయి. కొత్త రోడ్డు వేస్తామంటూ అధికారులు కంకర వేసి నిరుపయోగంగా వదిలేయడంతో పలు వాహనదారులు ప్రమాదా లకు గురి కావడం జరిగిందని సీపీఐ నాయకులు ఈ సందర్భంగా వివరించారు. రోడ్డు ప్రమాదాల విషయంపై ఇదివరకే పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేకపోయిందని వంక మర్తి వాసులు పేర్కొంటున్నారు. నూతనంగా రోడ్డు వేయడానికి ప్రభుత్వం నిధులను మంజూరు చేసి వంకమద్ది రోడ్డు క్రాస్ నుంచి పెదరాంపల్లి వరకు కంకర వేసి కారు వేసే కార్యక్రమాన్ని ప్రభు త్వాధికారులు మర్చిపోవడంతో పాదచార్యులు పలుమార్లు ప్రమాదా లకు గురి కావడం జరిగిందని సీపీఐ మండల నాయకులు జి. రమణ, రైతు సంఘం నాయకులు రామ్మోహన్, సీపీఐ రాష్ట్ర రైతు సంఘం కమిటీ సభ్యులు సూర్యనారాయణరెడ్డి వివరిం చారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ప్రమాదాల నివారణకు వెంటనే వంకమద్ది రోడ్డు మరమ్మతు పనులను పూర్తి చేయాలని సీపీఐ నాయకులు ఈ సందర్భంగా తెలిపారు.

ప్రజలకు సేవ చేయుట యువర్స్ ఫౌండేషన్ లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరం : పేద ప్రజలకు సేవ చేయుట యువర్స్ ఫౌండేషన్ యొక్క లక్ష్యమని అధ్యక్షులు వైకే శ్రీనివాసులు, కార్యదర్శి సుంకు బదిరి సుకుమార్, కోశాధికారి సి .రాధాకృష్ణ లు తెలిపారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో కావేరి హాస్పటల్ వారి సహకారంతో యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో ఉచిత మెగా వైద్య శిబిరమును నిర్వహించారు. ఈ శిబిరంలో కావేరి హాస్పిటల్, బెంగళూరు వైద్యులు అనూష, సౌమ్యలచే రోగు లకు ఉచిత వైద్య చికిత్సలతో పాటు ఆరోగ్య విషయంలో తీసుకో వలసిన జాగ్రత్తలను వివరించారు. అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడు తూ ఈ శిబిరంలో నూరు మందికి ఉచిత వైద్య చికిత్సలను అందిం చడం జరిగిందన్నారు. ఇప్పటికే యువర్స్ ఫౌండేషన్ పట్టణంలోనే కాకుండా అనేక జిల్లాలలో సేవా కార్యక్రమాలను నిర్వహించి ప్రజల వద్ద మంచి గుర్తింపు పొందడం మాకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. నేత్ర ధాన విషయంలో ప్రజలందరూ సహకరించినప్పుడే, అందరికీకంటి వెలుగును ప్రసాదించడం జరుగుతుందని తెలిపారు. పిఆర్వో జయరాం, సభ్యులు పోలా ప్రభాకర్, చాంద్బాషా,డాక్టర్ బి. వి. సుబ్బారావు, నామాల శ్రీనివాసులు, రమేష్ బాబు, నాగార్జున, కావేరి హాస్పిటల్ వీఆర్వో ముని ఇంద్ర,సతీష్ లు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర-రొద్దం : సత్యసాయి జిల్లా రొద్దం మండలం లో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపట్టిన భవిష్యత్ గ్యారెం టీ బస్సు యాత్రలో భాగంగా ఆదివారం సత్యసాయి జిల్లా అధ్యక్షులు పెనుగొండ మాజీ ఎమ్మెల్యే బీకే పార్థసారథి, ఉమ్మడి జిల్లాల పార్టీ బాధ్యులు బిటి నాయుడు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, రాష్ట్రస్థాయి నాయకులు, జిల్లాస్థాయి నాయకులు, నియోజకవర్గం కార్యకర్తలు పెద్ద ఎత్తున తురకల పట్నం గ్రామంలో రాష్ట్రభవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం గ్రామంలో ప్రవేశించగానే పెద్ద ఎత్తున బాణా సంచా పేల్చుకుంటూ పూల వర్షం కురిపిస్తూ కేరింత లు ఈల్లలతో ఘన స్వాగతం పలికారు. బస్సు యాత్ర రొద్దం, పెద్ద మంతూరు తదితర గ్రామాల్లో ప్రవేశించ గానే పెద్ద ఎత్తున నాయ కులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టారు.

కరాటే ఎంతో ఉపయోగపడుతుంది

విశాలాంధ్ర - ధర్మవరం : విద్యతోపాటు కరాటే భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడుతుందని వన్ టౌన్ - సిఐ. సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణములోని కొత్తపేట మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో బెల్ట్ టెస్ట్ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు.సీఐ సుబ్రహ్మ ణ్యం, మాంగల్య సిల్క్స్ అధినేత జింక పురుషోత్తంలు మాట్లాడుతూ చిన్నవయసు నుండే కరాటేను నేరవడం వల్ల, ఎంతో ఉపయోగ ఉంటుందని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు విద్యతో పాటు కరాటే విద్యను కూడా నేర్పించితే భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అవుతుందని తెలిపారు. ప్రమాద సమయాలలో కరాటే ద్వారా మనం రక్షించు కునే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా బాలికలకు ఈ కరాటే ఆపద సమయాలలో ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న దాడులను అరికట్టాలి అంటే కరాటే ఒక్కటే మార్గమని తెలిపారు. అంతేకాకుండా చదువుతోపాటు వివిధ క్రీడలు క్రీడల పట్ల కూడా ఆసక్తి చూపాలని తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా కరాటే మాస్టర్ ఇనాయత్ భాష ఉచితంగా కరాటే విద్యను నేర్పడం, అభినందించదగ్గ విషయమని తెలిపారు. తదుపరి కరాటే మాస్టర్ ఇనాయత్ భాష ఆధ్వర్యంలో బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లలో ప్రతిభ చూపిన 14మంది విద్యార్థులకు బెల్టులు, ప్రశంసా పత్రాలను, ముఖ్య అతిథుల చేత పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కరాటే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.